# A Meeting on Memory of Swamy Vivekananda

## వ్యక్తిత్వాభివృద్ధే విద్యలక్ష్యం

28.12.2017న ద్రావిడ విశ్వవిద్యాలయం "స్వామి వివేకానందుని సంస్మరణ సభ" జరుపుకుంది. స్వామి వివేకానంద జన్మించి 154 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంలో ఈ నెలాఖరులోగా దేశమంతా వివేకానందుని స్మరించి జనవరి 12ను యువతాదినోత్సవంగా జరుపుకోబోతున్న తరుణాన్ని గుర్తించాలని ఒక సంస్మరణ సభ నిర్వహించింది.

స్వామి వివేకానందుని జీవనరేఖలను డా. సత్యవాణి పరిచయం చేశారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం, ప్రసంగాలు వివరించారు. రామకృష్ణా మఠాన్ని స్థాపించటం, మానవత్వాన్ని ప్రబోధించటం మాత్రమే కాక మనసుకు తెలివికి ఎంతప్రాధాన్యత నిచ్చారో దేహ ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యాన్నిచ్చారు. యువతకు ఆయనిచ్చిన గొప్ప ప్రబోధాల్లో ముఖ్యమైనవి 1. ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మెదడుంటుంది; 2. అలలంటే నాకిష్టం ఎగసిపడుతాయని కాదు పడినా లేస్తాయని; 3. లే, మేల్కొను, ముందుకుసాగు లక్ష్యం చేరేదాకా ఆగకు. భారతదేశపు ఐక్యత గురించి ఆనాడే కలలు కన్నాడు. మానవ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయటమే, మానవత్వపు సేవాపరిమళాన్ని, సేవాదృక్పథాన్ని నింపతమే విద్యాలక్ష్యం అన్న వివేకానందుని బోధనను ప్రతి విద్యార్థి గుర్తించి ఆదిశలో ముందుకు సాగితే భారతదేశ అభివృద్ధికి అది తోడ్పడుతుందని వివరించారు.

విద్యామానవ వనరుల పీఠాధిపతి, ఐ.క్యూ. ఏ. సి. డైరక్టరు ఆచార్య శ్రీనివాసకూమార్ గారు వివేకానందుని బోధనల్లోన్ని స్ఫూర్తిని విద్యార్థులు పొందాలని చెప్పారు.

మల్లికార్జున్, ఫారుక్ అహ్మద్ (టి.పి.టి); ఆసిఫ్, సందీప (ఎమ్. ఏ. కన్నడ) జగదీశ్, శరవణన్ (ఎమ్. ఏ. తమిళం) విద్యార్థులు వివేకానందుని వ్యక్తిత్వం, బాల్యం, తాత్త్విక దృష్టి, ఆయన బోధనల్లోని మాణిక్యాల వంటి మాటలను గుర్తు తెచ్చుకొని వాటి గురించి ప్రసంగించారు.

ఈ సభలో తులనాత్మక భాష, అనువాద పీఠాధిపతి ఆచార్య శారద, కన్నడ విభాగాధిపతి డా. జయలలిత తెలుగుపండిత శిక్షణ, కన్నడ, తమిళ విద్యార్థులు పాల్గొన్నారు. టి.పి.టి. విద్యార్థి ఫరుక్ ఆహ్వానం పలకగా, కన్నడశాఖ విద్యార్థిని ప్రియాంక వందన సమర్పణ చేశారు.


Saint of Modern India
The Man and

